# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
## ఇన్స్యూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్

పర్యవేక్షకులవారి కార్యాలయము
ఇ.ఎస్.ఐ, ఆసుపత్రి, సనత్‌నగర్, హైదరాబాద్ – 500 038.

### ఉద్యోగ ప్రకటన

డైరెక్టర్ ఆఫ్ ఇన్స్యూరెన్స్ మెడికల్ డిపార్ట్‌మెంట్ వారి నియంత్రణ క్రింద ఇ.ఎస్.ఐ హస్పిటల్, సనత్‌నగర్, హైదరాబాద్ – 500 038 నందు నర్సింగ్ ఆర్డర్లీగా శాశ్వత ప్రాతిపదికన భర్తీచేయుటకు 12 (పన్నెండు) పోస్టులకు గాను క్రింది అర్హత గల అభ్యర్థుల నుండి దిగువ తెలిపిన నమూనాలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

| | | | |
|---|---|---|---|
| 1. | ఉద్యోగం పేరు | : | నర్సింగ్ ఆర్డర్లీ |
| 2. | ఖాళీల సంఖ్య | : | 12 (పన్నెండు) |
| 3. | జీతం శ్రేణి | : | రూ. 6,700 – 20,110 |
| 4. | విద్యార్హత | : | 8వ తరగతి తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండవలెను. |
| 5. | వయోపరిమితి | : | ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి సర్వీసెస్ రూల్స్‌ని అనుసరించి తేది 01-07-2011 నాటికి 18 సంవత్సరములు నిండి 34 సంవత్సరములు మించకుండా ఉండాలి. (ఎస్.సి/ ఎస్.టి/ బిసి కేటగిరి అభ్యర్థులకు 5 సం॥ వయోపరిమితి సడలింపు కలదు మరియు అంగవైకల్యం కలవారికి 10 సం॥ వయోపరిమితి సడలింపు కలదు). |
| 6. | రూల్ ఆఫ్ రిజర్వేషన్ | : | ST-1 (WOMAN) / ST-2 / OC(W)-2 / OC -3 / SC-1 / SC (W)-1 / BC B -1 / BC D (WOMAN)-1. |
| 7. | స్థానిక హోదా | : | 2వ తరగతి నుండి 8వ తరగతి వరకు గల అధ్యయన ధృవపత్రము లేదా 7 సంవత్సరములకు తక్కువ కాకుండా నివాస ధృవపత్రము లేదా స్థానిక ధృవ పత్రము సంబందిత అధికారి నుండి తప్పనిసరిగా దాఖలు చేయవలెను. దానిని బట్టి అభ్యర్థి యొక్క స్థానిక జిల్లా హోదా నిర్ణయించబడును. |
| 8. | ఎంపిక విధానం: | 1) | అర్హత పరీక్షలో పొందిన మార్కులకు 50 గరిష్టంగా మార్కులు కేటాయించబడును. |
| | | 2) | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రథమ చికిత్స |

సర్టిఫికెట్‌నకు 20 మార్కులు కేటాయించబడును.

3) కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుచున్న వారికి సంవత్సరమునకు ఒక మార్కు చొప్పున గరిష్టంగా 5 మార్కులు కేటాయించబడును.

4) పర్సనాలిటీ టెస్ట్ (మూర్తిమత్వ పరీక్ష)నకు గరిష్టంగా 25 మార్కులు కేటాయించబడును.

అభ్యర్థులు ఈక్రింద ఉదహరించిన నమూనాలో తమ దరఖాస్తులను ఈ క్రింద తెలిపిన చిరునామాకు తేది. 20.12.2011 సాయంత్రం 5 గంటల లోగా తపాలా ద్వారా మాత్రమే పంపవలెను.

**చిరునామా:** **OFFICE OF THE SUPERINTENDENT,**
**E.S.I. HOSPITAL, SANATHNAGAR,**
**HYDERABAD - 500 038.**

**గమనిక:** 1) కవరు పైభాగమున "Application for the Post of Nursuing Orderly" అని వ్రాయవలెను. తగు విధంగా భర్తీ చేయని దరఖాస్తులు తిరస్కరించబడును.

2. దరఖాస్తుతో ఈ క్రింద తెలుపబడిన అటెస్టెడ్ నకళ్ళను తప్పనిసరిగా జతపరచవలెను.

ఎ. 8వ తరగతి మార్కుల జాబితా

బి. పుట్టిన తేది ధృవీకరించిన సర్టిఫికెట్.

సి. రెండో తరగతి నుంచి 8వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ లేదా నివాస లేదా స్థానిక సర్టిఫికెట్ 7 సంవత్సరములకు తక్కువ కాకుండా సంబందిత అధికారి నుండి పొందిన ధృవపత్రం.

డి. అదనపు అర్హతలు కలిగి ఉంటే అట్టి ధృవపత్రములు

ఇ. కాంట్రాక్టు పద్దతిలో పనిచేసిన కాలమునకు వారు తమ సంబంధిత అధికారి నుండి పొందిన కాలవ్యవధి మరియు సంతృప్తికరమైన సేవా సర్టిఫికెట్.

ఎఫ్. కుల ధృవపత్రము.

జి. వికలాంగ ధృవపత్రము.

3) నిర్దిష్ట గడువు తేది దాటిన తరువాత వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడును.

# ధరఖాస్తు నమూనా

## నర్సింగ్ ఆర్డర్లీ ఉద్యోగంనకు ధరఖాస్తు

గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయబడిన ప్రస్తుతం తీసుకున్న పాస్‌పోర్ట్ సైజు ఫోటో

1. ధరఖాస్తుదారు పేరు (విడిఅక్షరాలలో) :
2. తండ్రి / భర్తపేరు :
3. లింగవర్ణము (సెక్స్) :
4. పుట్టిన తేది :
5. వయస్సు :
6. చిరునామా :
7. సామాజిక స్థాయి (ఎస్.సి/ ఎస్.టి/ బిసి/ ఒసి)
8. శారీరక వికలాంగ వర్గమునకు
   చెందినవారు (మెడికల్ బోర్డ్‌చే జారీ
   చేయబడిన సర్టిఫికెట్‌ను జతపరచవలెను.
9. 2వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యా వివరములు (స్టడీ పర్టిక్యులర్స్)

| క్రమ సంఖ్య | తరగతి | చదివిన పాఠశాల పేరు, ప్రదేశం | జిల్లా |
|---|---|---|---|
| 1. | 2వ తరగతి | | |
| 2. | 3వ తరగతి | | |
| 3. | 4వ తరగతి | | |
| 4. | 5వ తరగతి | | |
| 5. | 6వ తరగతి | | |
| 6. | 7వ తరగతి | | |
| 7. | 8వ తరగతి | | |

10. 8వ తరగతి మార్కులు మరియు మార్కుల శాతం:

త్రిప్పిచూడుము

జతపరచబడిన ధృవ పత్రములు

| | |
|---|---|
| 1. | 6. |
| 2. | 7. |
| 3. | 8. |
| 4. | 9. |
| 5. | 10. |

పైన పొందుపచబడిన విషయములన్నియు యదార్థములనియు తదనంతరం అవి నిజము కాని యెడల మీరు తీసుకొనే ఏ చర్యకైనా బాధ్యుడనని ఇందుమూలముగా తెలియపరచుచున్నాను.

**అభ్యర్థి సంతకము**